# అమ్మా! నేనెందుకు వద్దు?



**మహిళల కష్టసుఖాలకు-ముఖ్యంగా మధ్యతరగతి కుటుంబాల్లో, అందునా పట్టణ ప్రాంతాల్లో చదువుకొన్న యువతుల అంతరంగానికి అద్దం పడుతూ కె.రామలక్ష్మి రాసిన కథలు, నవలలు, వ్యాసాలు, శీర్షికలు తెలుగు సాహిత్యంలో విశిష్టమైన స్థానాన్ని ఆర్జించుకొన్నాయి.**

ఉదయం వేళ క్లినిక్ చాలా రద్దీగా ఉంది. రెండూ, మూడు నెలల గర్భిణీస్త్రీలు జంటగా భర్తలతో సహా డాక్టరమ్మ పిలుపు కోసం ఎదురుచూస్తున్నారు. కొందరు భర్తలు నిలకడగా కూర్చోలేక బయట నిలబడి సిగరెట్లు కాలుస్తున్నారు. కొందరి ముఖాలలో చిరాకు కొట్టొచ్చినట్టు కనబడి పోతూంది. అప్పుడే భార్యని వెంటపెట్టుకుని రామారావు వచ్చాడు. చుట్టూ కలయచూశాడు - రెండు ఖాళీ కుర్చీలు జతగా కనబడతాయేమోనని. ఒకటే అనవసరపు భారం పూర్తిగా మోయాలని నీకుమాత్రం రూలెక్కడవుంది చెప్పు?'' భార్యమీదికి కాస్త వంగి ఆమెకొక్కర్తెకే వినబడాలని చెప్పాడు రామారావు.

భర్త ముఖంలోకి అమాయకంగానూ, భయంగానూ ఓసారి కళ్ళెత్తి చూసి తల దించేసుకుంది సుశీల. 'గర్భంలో శిశువు తల్లికి ఎప్పుడైనా భారం అనిపిస్తుందా!' నవ్వొచ్చిందామెకి. ''నువ్వలా ముంగిలా ముఖం మాడ్చుకు కూర్చోకు. ఇది మనిద్దరి సమస్య, మరిచిపోకు. ఈరోజు పరీక్ష ఫలితం చెప్తుంది. దాన్ని నరదాగా చెప్పాడు.


తనకి తెలియకుండానే గదిలోంచి బయటికి వస్తున్న వారిని గమనించడం ప్రారంభించింది సుశీల. కొందరు నిజంగానే పెల్లుబికిన ఉత్సాహంతో వస్తుంటే, కొందరు ముఖాలు చిన్నబుచ్చుకొని వస్తున్నారు. నిజంగానే వాళ్ళు బాధపడుతున్నారా అన్న ఆలోచనలో పడింది సుశీల. చూస్తూండగానే జనం తగ్గుతు వస్తున్నారు.

సుశీలనీ, రామారావునీ లోపలికి పిలిచింది నర్సు. ''సుశీలా, మరిచిపోకు. ఇంటి దగ్గిర జరిగిన రాద్ధాంతం చాలు. ఈ రోజుల్లో కూడా నీలాంటి ఛాందసురాలు నాకు భార్యగా వచ్చిందంటే ఆశ్చర్యంగా ఉంది. చదువుకున్నదానివి, బరువు బాధ్యతలు తెలిసినదానివి. పిచ్చి పిచ్చి ఆలోచనలు కట్టిపెట్టు. పద'' అంటూ గదిలోకి నడిచాడు. ''అడిగినదానికి నిస్సంకోచంగా బదులు చెప్పు.'' హెచ్చరిస్తూనే- ''నమస్కారం'' అంటూ డాక్టరమ్మకేసి తిరిగాడు రామారావు.

''కూర్చోండి'' అంటూ ఎదురుగా వున్న రెండు కుర్చీలు చూపింది డాక్టర్.

ముందు టేబిల్‌మీదున్న కేస్‌ఫైల్సు లోంచి ఏరి సుశీల ఫైల్ తీసింది. తనముందు పెట్టుకుంది. సుశీల చేతులు సన్నగా వణకడం ప్రారంభించాయి. నోరు ఎండిపోతున్నట్టు అనిపించసాగింది. నుదుట చిరుచెమటలు పోయడం ప్రారంభించాయి.

చిత్రాలు: పి.ఎస్. బాబు



కుర్చీలో కాస్త ముందుకు వంగి ''చెప్పండి డాక్టర్'' అని అడిగాడు రామారావు. అతని కంఠపు తీరే అతని ఆత్రతని పట్టిస్తూంది.

''సారీ మిస్టర్ రావ్. మీకు పుట్టబోయే శిశువు ఆడపిల్లే. తొంభయి రోజులు పూర్తి అయిపోయింది. మీరు ఆలస్యం చేసుకోక డిసైడ్ చేసుకోండి.'' చెప్పి కుర్చీలో జేరబడింది డాక్టర్. ఆమె సుశీలని పరీక్షగా చూస్తూంది.

> **''సారీ మిస్టర్ రావ్ మీకు పుట్టబోయే శిశువు ఆడపిల్లే. తొంభయి రోజులు పూర్తి అయిపోయింది.'' చెప్పి కుర్చీలో జేరబడింది డాక్టర్.**

ఉంది. ''నువ్వు కూర్చో సుశీలా'' అంటూ ఆమెని కూర్చోపెట్టాడు. బాగా దగ్గరగా నిలబడ్డాడు.

మారుమాట్లాడకుండా కూర్చుంది సుశీల. ఆమె పేరులోనే ఉందికదా సౌమ్యత. ఆమె కళ్ళకింద నల్లటి వలయాలు బాగా విస్తరించి ఉన్నాయి. మనిషి అందంగానే ఉంది. కాని ఆ అందం తాలూకు కాంతి ఆ కళ్ళలోనూ, ముఖంలోనూ ప్రతిఫలించడం లేదు. నుదుట కుంకుమబొట్టు కాస్త పెద్దదే పెట్టుకుంది. పొడుగాటి జుట్టు కాస్త అస్తవ్యస్తంగా అల్లినట్టుంది. జడ పొడుక్కి తగ్గట్టు అందంగా కనబడడమేలేదు. కట్టుకున్న లేతరంగు నీలంచీర ఆమె ముఖంపై ఇంకా డల్‌నెస్ పరుస్తోంది. ఏ కోశానా ఉత్సాహంలేని మనిషిలాగా తోస్తోంది చూడడానికి. ''చూడు. అంతా నీకేసి ఎలా చూస్తున్నారో. ఎందుకంత నీరసం? ఈ రోజుల్లో ఇది చాలా మామూలు విషయం సుశీలా. బట్టి నిర్ణయించుకుందాం-'' అంగీకారం కోసమా అన్నట్టు భార్య ముఖంలోకి చూశాడు.

ఇంతట్లో డాక్టరమ్మ గది తలుపులు తెరుచుకుని ఓ జంట బయటికి వచ్చారు. వారి ముఖాలు వెలుగులు వెదజిమ్ముతున్నాయి. కూర్చున్న అందరి చూపులూ ఒక్కసారి వారిమీద వాలాయి. సిగ్గుతో భార్య తల దించుకున్నా ముఖంలో ఉత్సాహం కనుమరుగు చేయలేకపోయింది. ''చూడు'' అంటూ ఆ ఇద్దరినీ చూపెట్టాడు భార్యకి. ''వాళ్లకి మగపిల్లాడే నని చెప్పి వుంటుంది డాక్టర్...గదిలోంచి బయటికి వచ్చేవాళ్లని జాగ్రత్తగా చూడు సుశీలా. ముఖాలు ముడుచుకుని వస్తే అమ్మాయి అని అర్థం. ఇలా వెలిగిపోతూవస్తే అబ్బాయేనని అర్థం.'' చాలా

''మీరు చెప్పండి'' అంది.

సుశీల భర్త ముఖంలోకి చూసింది - అతగాడు పెదవులతో నవ్వుతూ - కళ్లతో హెచ్చరిస్తున్నాడు - మళ్లీ మొదటికొచ్చావేమిటి అన్నట్టు.

''చూడమ్మా, ఇలాంటి నిర్ణయాలు పూర్తిగా మీ ఇష్టంమీద ఆధారపడి ఉంటాయి. రోగం అయితే వైద్యనిర్ణయం మేం చేస్తాం. కాని ఇది రోగం కాదు. అందుకే నిర్ణయం మీమీద - ముఖ్యంగా నీమీద ఆధారపడి ఉంది.'' స్పష్టంగా చెప్పింది డాక్టర్.

ఒళ్లో పెట్టుకున్న చేతుల గోళ్ళు చూసుకుంటూ కూర్చుంది సుశీల. ఆమె నోట మాట రానంటూంది.

''మా నిర్ణయంలో మార్పులేదు డాక్టర్‌గారూ. తను సిగ్గుపడుతోంది. మేం ఇంట్లో దీన్ని గురించి మాట్లాడు

కునే వచ్చాం. మీరు ఎప్పుడు ఎడ్మిట్ చేయమంటే అప్పుడు తీసుకొచ్చి ఎడ్మిట్ చేస్తాను'' అన్నాడు రామారావు. సుశీల ముఖంమీదినుంచి దృష్టి మరలించుకోలేదు డాక్టర్. సుశీల విశాలమైన కళ్ళు వర్షించడానికి సిద్ధంగావున్న మేఘాల్లాగా ఉన్నాయి. తల ఎత్తితే చాలు కన్నీళ్ళు జారిపడడానికి సిద్ధంగా ఉన్నాయి.

''సుశీలా, నిన్నే అడుగుతున్నారు. అలా డీలా పడిపోతే ఎలా?'' అనునయంగానూ, హెచ్చరికగానూ కూడా ధ్వనించేలాగా సుశీలతో అన్నాడు రామారావు. 'ఇంటికి రా చెప్తా' నన్నట్లుగా ఉందా మాట - సుశీల చెవులకి.

''మీ యిష్టం'' అంది వినీ వినపడనంత నెమ్మదిగా.

''మిస్టర్. రావ్, మీరు ఆమెపై ఒత్తిడి తేకండి. ఇలాంటి విషయాలలో ఆడదానిపైనే నిర్ణయభారం కూడా ఉంచడం మంచిది. మీరు మళ్ళీ వచ్చి నన్ను చూడండి. ఓ.కె'' అంది, ఇక మీరు వెళ్లి రావచ్చన్నట్లు.

''సరే, డాక్టర్. రేపే వచ్చి మీకు చెప్తాను. పద సుశీలా'' అంటూ లేచాడు. యాంత్రికంగా అతణ్ణి అనుసరించింది సుశీల. కీ ఇస్తే కదిలే బొమ్మలాగా నడుస్తున్న సుశీలని చూస్తూంది డాక్టర్.

సుశీలతో బయటపడిన రామారావు ఆటో కోసం

''అదే-ఆ ఒక్కరూ ఆడముండ కావడం నా కిష్టం లేదు.'' ఆవేశంగా, కోపంగా అరిచాడు రామారావు. సుశీల చేతిలోని కాఫీ మగ్గు అతని చేతి విసురుకి దూరంగా వెళ్ళి పడింది. మగ్ కాస్తా ముక్కలైంది.

రెండడుగులు వెనక్కి వేసి దూరంగా నిల బడింది-''పెళ్లయిన తొలి రోజు నుంచి మీ మాటలే వింటూ, మీ కోరికలే తీరుస్తూ బ్రతికాను. డబ్బు కూడబెట్టాలి. ఐదేళ్లు పిల్లలు వద్దు. డాక్టర్ని అడిగి మాత్రలు తెచ్చుకో అన్నారు. ఒక్క సంవత్సరం వేసుకుని, కొన్త గాప్ ఇచ్చి మళ్ళీ కావలిస్తే వేసుకోమని హెచ్చరించింది. వీళ్లలాగే అంటారు. నీకేం కాదన్నారు. వాటివల్ల నేనే బాధలు పడ్డాను కాని మీ కోరికల గుర్రాలకి దాణా లేకుండా చెయ్యలేదు. మీ ప్రణాళిక ప్రకారం బ్రతికేశాం. ఇప్పుడు మీరు నిర్ణయించారు, కనుక కడుపు వచ్చింది. ఇన్నేళ్లు నేను మిమ్మల్ని ఏమీ అడగలేదు. మీరూ నన్ను నీకేం కావాలని, నీ కోరిక ఏమిటని అడగలేదు-ఇప్పుడీ నిర్ణయం...''

రామారావు కుర్చీలోంచి లేవడం చూసి ఆగి పోయింది సుశీల.

''ఆగిపోయావేం? కానివ్వు లెక్చర్'' అన్నాడు.

''లెక్చర్ కాదండీ, నా మనసులో మాట చెప్పాలని నా ప్రయత్నం. దానికి విలువ ఇచ్చేదీ ఇవ్వనిదీ

నవ్వి-''మీ అమ్మ ఆడది. సంపాదన లేదు కనుక ఒక్క చాకిరీతో సరిపెట్టారు. నేను ఆడదాన్ని, చాకిరీ చేస్తున్నా, సంపాదిస్తున్నా, కాని ఏం లాభం? శ్రమ పెరిగిందే గాని పరువు పెరగలేదు. ఇక ఈ విషయం మనం చర్చించవద్దు. మీ రెప్పుడు ఎడ్మిట్ కమ్మంటే అప్పుడే...'' అంటూ వంటిల్లు ప్రవేశించింది సుశీల. ఆమెకి మెదడూ, మనస్సూ కూడా పూర్తిగా ఖాళీ అయిపోయినట్టు అనిపించింది.

రామారావు చాలాసేపు పచార్లు చేసి, 'ఆడా ళ్ళింతే. ఇంత గోల పెడతారు. తీరా ఆడపిల్ల పుట్టిందనే సరికి ఏడుస్తారు. అదే సర్దుకుంటుంది' అనుకున్నాడు. తయారై వంటింట్లోకి తొంగి చూశాడు. బల్లమీద లంచ్ బాక్సు సిద్ధంగా ఉంది. అది అందుకుని చక్కా పోయాడు రామారావు.

వీధి తలుపు వేసిన చప్పుడు విని హాల్లోకి వచ్చింది సుశీల. ఆమెకి నవనాడులూ క్రుంగి పోయినట్టుంది. బ్రతుకంటే అసహ్యంకూడా పుట్టు కొస్తూంది. తలుపు లోపల గడియ వేసుకుని వెళ్లి పడుకుంది. కంటినీరు చెంపల మీదినుంచి దిగజారి తలగడ తడిపేస్తూంది. తుడుచుకునే ప్రయత్నం కూడా చేయలేదు. సీలింగ్ ఫాన్ చప్పుడు మినహా సర్వం ప్రశాంతంగా ఉంది వాతావరణం. సుశీల మనసు మటుకు కుళ్లి కుళ్లి ఏడుస్తూంది. అలాగే మగత నిద్రలోకి జారుకుంది.

''నేనమ్మా.

నీ గర్భస్థశిశువునే. గుర్తు పట్టలేదు కదూ!'' 'ఆఁ' అంటూ రెండు అరచేతులూవేసి తన పొట్ట తడిమి చూసుకొంది - భయంగానే.



ఓ అరగంట నిలబడ్డాడు. నిలబడినంత సేపూ సుశీలమీద గొణుగుతూనే ఉన్నాడు... 'జనం-జనం. ఎటుచూసినా జనమే-దానికంతా నీలాంటి వాళ్లే కారణం' అన్నట్టుందతని సణుగుడు.

ఇంట్లోకి అడుగు పెట్టగానే అప్పటి దాకా బిగపట్టిన కంట్రోల్ కాస్తా సడలిపోయింది.

''ఎంత ధైర్యం నీకు? డాక్టర్ దగ్గరికి వెళ్ళడానికి ముందే చెప్పాక కూడా అలా చేస్తావా? నీకూ నాకూ మొన్న జరిగిందానికి ఆడపిల్ల ఒక్కతే లోటా?'' వెటకారంగా అడిగాడు.

''అలా అని కాదండీ...మీరు కాస్త ఆలోచించ రెందుకు?'' నూతిలోంచి వస్తున్నట్టుంది సుశీల ప్రశ్న.

''ఏమిటి ఆలోచించాలి? ఎందుకంత పెద్ద ఆలోచన ఈ చిన్న విషయానికి? మనవరాలు పుడితే ఎస్టేటు రాసిచ్చేస్తాడా మీ నాన్న? చచ్చీచెడీ మీ పెళ్ళిళ్ళు చేయగలిగాడు. నీ జీవితమే నీకు పెద్ద గుణపాఠం కావలసిందేనే. కానీ ఏం లాభం? నీలాంటి మట్టిబుర్రలు భవిష్యత్తు గురించి కనీసం కలలు కూడా కనలేవు!'' వాలుకుర్చీలో సాగిలపడి బాధ ప్రకటించాడు. ''ముందీ కాఫీ తాగండి. నిదానంగా ఆలోచించండి-ఏ పిల్ల అయితేనేమండీ-ఆరోగ్యంగా, అంగవిహీనం లేకుండా పుట్టాలి. ఇద్దరే భారం అనుకుంటే, ఒకరితోనే ముగించుకుందాం. తప్పేముంది?'' నెమ్మదిగా అంది సుశీల.

మీరు చేసే నిర్ణయం. దాన్ని మార్చడం నా తరం కాదని నాకు తెలుసు.'' చాలా నిస్సారంగా అంది.

''తెలిసీ ఏం చేశావు? నాలుగైదు రోజులు వరసగా సెలవులు వస్తున్నాయి. లీవక్కర లేకుండా పని జరిగిపోను. నీకెందు కర్థం కావడం లేదు. మొండి తనం చేసి తన్నులు కూడా తిన్నావు గాని''... ఆగాడు.

''దెబ్బల భయం తగ్గిపోయిందండీ... కడుపున పెరుగుతున్న జీవాన్ని తలచుకుని... దాన్ని మీరు తీసేసుకోవాలంటున్నారు...''

''జీవితాలని సుగమం చేసుకోడానికే-తెలివి, సంపాదన. కష్టాల్లో కూరుకుపోడానికి కాదు. ఆడ పిల్లల వల్ల ఎన్ని అనర్థాలు, ఎన్ని కష్టాలు కొనితెచ్చు కోడం... ఎంత వృథా ఖర్చు...'' చాలా మథించిన మేధావి లాగా అంటున్న భర్త కేసి చూసి కాస్త

''అమ్మా...అమ్మా...'' అంతరాంతరాలలో నుంచి సన్నగా వినిపించింది. తియ్యని పిలుపు.

''ఎవరు?'' ఉలిక్కిపడింది సుశీల.

''నేనేనమ్మా. నీ గర్భస్థ శిశువునే. గుర్తు పట్టలేదు కదూ!''

''ఆఁ'' అంటూ రెండు అరచేతులూ వేసి తన పొట్ట తడిమి చూసుకుంది-భయంగానే.

''అమ్మా-నేనెందుకు వద్దు?'' సూటిగా వచ్చిన ప్రశ్నకేం చెప్పాలో తెలియక అటూ ఇటూ చూసింది సుశీల. ''చెప్పమ్మా. నేనేం తప్పు చేశానని?''

సుశీల చెవులు మూసుకుంది. అయినా...ఎందుకు? ఎందుకు వద్దమ్మా నేను చెప్పు? అన్న ప్రశ్న ఇంతకు పదింతలై చెవులు బద్దలు చేస్తూంది.

''ఎందుకేమిటి? పిచ్చి తల్లీ. ఆడదై పుట్టిన కంటే అడవిలో మానైతే ప్రయోజనం ఉంది...పుట్టి నేనేం బావుకున్నాను? నువ్వు పుట్టకుండా ఉండడం నీ

మేలు కోరే. చిట్టి తల్లీ. నీకెలా చెప్పను? ఏమని చెప్ప గలను?'' భోరున ఏడ్చింది సుశీల...''ఏడవకు. ఎందుకీ వృథా కన్నీరు? ఏడిచి ఎప్పుడైనా ఏమైనా సాధించగలిగావా చెప్పు.''

''లేదు. ఏమీ సాధించలేదమ్మా. ఈ బ్రతుకు తొలి దినాల నుంచీ భారంగా శిలువలాగా మోస్తూ వస్తున్నాను. ఈ భారాన్నంతా నీ రాక మరిపిస్తుందని ఎదురు చూశాను...కాని...''

''మరి ఇప్పుడెందుకు వద్దనుకుంటున్నావు? అమ్మా, నేను కడుపున రూపం దాల్చిన తొలి ఘడియ నుంచీ ఎంతో శ్రద్ధగా పోషిస్తూ వచ్చావే. ఇప్పుడింత నిర్దాక్షిణ్యంగా లాగి పారేయిస్తా వెందుకు? నామీద ప్రేమ పోయిందా?''

''లేదు లేదు...నామీద నాకే అసహ్యం ఎక్కువైంది... బ్రతకాలంటే-జీవచ్ఛవంలా బ్రతకమని రాశాడమ్మా ఆ భగవంతుడు. నన్ను క్షమించు తల్లీ. నన్ను నువ్వు అసహ్యించుకోకు...నీకీ జీవితం అర్థం కాదు చిట్టి తల్లీ...తిండీ బట్టా ఇచ్చాం. తలదాచుకుందుకిల్లు చూపించాం. శరీరానికి సుఖం ఇచ్చాం. ఇంకేం కావాలి- అంటూ మనస్సుని తూట్లు పడేస్తారు. మేధకు ఇనుపసంకెళ్ళు బిగిస్తారు... నీకంటూ నీకేం మిగల్చరు. నువ్వు పుట్టుకతో బానిసవి. బానిసగానే చచ్చిపోతావు. ఇలాంటి జీవితం నీకెందుకు తల్లీ? వద్దు. వద్దు. ఈ నరకం నువ్వు చూడకూడదు.''

''అమ్మా. నువ్వేనా ఈ మాట అంటూంట? పుట్టని పాపకి లాలిపాట, కూనిరాగాలు తీస్తావే. పుట్టని నాకీ గర్భంలో వెచ్చదనాలు తేల్చావే... నీముఖం నేను చూడొద్దా?...రోజులు మారుతాయమ్మా. ఆశ చావకూడదు.''

''ఆశా!అదే నన్నిలా తయారు చేసిందంటే నమ్మలేవు కదూ? పుట్టినింటి కంటే మెట్టినింటా, మెట్టినింటి కంటే భర్త సందిటా జీవితం ఆనందంగా ఉంటుందన్న ఆశ నన్నిలా మ్రానుగా మార్చేసింది...ఏం మారినా ఆడదాని బ్రతుకు మారదని క్షణక్షణం తెలుస్తున్నా ఆశ చావలేదు...తెలిసి తెలిసీ నిన్ను ఈ కూపం లోకి లాగడం ధర్మం కాదే మోనన్న ఊహ నాకిప్పుడు వస్తూంది. తండ్రి వద్దని, అటువాళ్ళూ ఇటు వాళ్ళూ ఆడపిల్లా అని ఈసడిస్తూంటే-నేను నిన్నెలా రక్షించగలనమ్మా. చేతులూ కాళ్ళూ కూడా కట్టి వేయబడ్డ ఆడదాన్ని నేను... చూడని ఈ లోకం గురించి సుందరంగా ఊహించుకోకు చిట్టితల్లీ. మోసపోతావు.'' ఒప్పించడానికా అన్నట్టు ప్రాధేయపడ సాగింది సుశీల.

చిన్న నవ్వు. అప్పుడే విడని మొగ్గలో రంగులు తేల్తున్నట్టు-''మనసుంటే మార్గం ఉండదా అమ్మా నీ జీవితపు కారుమేఘానికి నువ్వే వెండి అంచువి ఎందుకు కాకూడదు? ఆలోచించావా? నీకోసం కాదమ్మా. పుట్టని నా కోసం ప్రయత్నించలేవా?'' మౌనంగా ఊరుకుంది సుశీల.

''నీకోసం నువ్వు ప్రయత్నించకుండానే ఓటమి అంగీకరిస్తావా చెప్పు? సృష్టికి నువ్వే ఆధారం. నిన్నే నిర్లక్ష్యం చేసుకుంటావా చెప్పు. నీకోసం ఆలోచించలేదిప్పటి వరకూ. అందరి కోసం బ్రతికావిప్పటివరకూ. ఇప్పుడు ...ఇప్పుడు నా కోసం ఆలోచించలేవా? నాకో చిన్న ఆశాలోకం సృష్టించలేవా? మీ పాతతరాల కంటే మీరెందుకింత దిగజారిపోవడం? పోను పోను ప్రజ్వరిల్లవలసిన మీ జీవితాలెందుకిలా కొడిగట్టిపోవాలి? ఈ త్యాగం ఎవరి కోసం అమ్మా? నాకోసం కూడా కానప్పుడు...ఈ త్యాగాలకి అర్థమే లేదే? అమ్మా...నన్ను చూడాలని లేదా? నాకు నీ అనురాగం పొందాలనే ఉంది. అమ్మా. కళ్ళు తుడుచుకో. లే...నీ మనసులో మాట కచ్చితంగా చెప్పు. నీ నిర్ణయం మీద నువ్వే దృఢంగా నిలబడక పోతే-ఎలా?...వెళ్ళు. వెళ్ళి డాక్టరమ్మకి చెప్పు. ఆమే ఆడదేకదా''...

సుశీల ఆలోచిస్తూ మగతగా అలాగే పడుకొని ఉంది. ఎందుకు? ఎందుకు? ఇదే ప్రశ్న. సమాధానం దొరకని ప్రశ్నఆమె తల బద్దలు చేస్తూంది...

ఎవరో తలుపు కొడుతున్న చప్పుడు విన్పించుతూంది. గడియారం కేసి చూసింది. ''ఏమిటి అంత మొద్దునిద్ర.'' ప్రశ్నించాడు తలుపు తెరచీ తెరవగానే.

''తెములు. డాక్టర్ గారీ మధ్యాహ్నం ఎడ్మిట్ చేసుకుంటానన్నారు'' అంటూ బ్రీఫ్‌కేస్ మంచం మీదికి విసిరాడు. సుశీల లేచి తల దువ్వుకుంది. స్నానం చేసి మంచి చీర కట్టుకుంది. చిన్న పెట్టెలో ముఖ్యమైన వస్తువులు సద్దుకుంది. ''నేను రెడీ'' అంది ...మ్మలేనట్టు చూశాడు రామారావు.

ఆటోలో ...డా సుశీల ముఖంలోకి అప్పుడప్పుడు చూస్తూనే ఉన్నాడు, క్షణంలో ఇంత మార్పా అని. ''సుశీలా, నా మీద కోపం లేదు కదూ.'' చేయి అందుకుంటూ అడిగాడు. ''ఛ. ఎందుకు కోపం? ఇప్పుడింకెవరి మీదా నాకు కోపం లేదు'' అంది.

క్లినిక్‌ని ఆనుకుని వెనకగానే ఉంది చిన్న ఆస్పత్రి. చక్కగా అధునాతనంగా ఉంది. డాక్టరమ్మ కన్సల్టింగ్ రూంలోకి అడుగు పెడుతూనే ''డాక్టర్, ఇదిగో తీసుకువచ్చాను'' అన్నాడు. డాక్టరమ్మ తలెత్తి ఇద్దర్నీ చూసింది. ''మీరు వెళ్ళి బయట కూర్చోండి రావ్. నేను ఈమెతో మాట్లాడి ఎడ్మిట్ చేసుకుంటా'' అంది. అయిష్టంగానే బయటికి నడిచాడు రామారావు.



“నాకు తెలుసు మీకు కోపం వస్తుంది. నన్ను కొడతారు. చచ్చేలా కొడతారు. అప్పుడైనా గర్భం విచ్ఛిన్నంకాదా అనుకొంటారు...'' అంది సుశీల.

''ఏం సుశీలా?'' అడిగింది డాక్టర్.

''డాక్టర్‌గారూ, నేనీ పాపని వదులుకోలేను. నన్ను క్షమించండి. నా చేతకానితనానికి నా చిట్టి తల్లిని బలిపెట్టను...ఇన్నేళ్ళూ అందరి కోసం బ్రతికాను. ఇప్పుడీ పుట్టని పాప కోసం బ్రతకాలని నిర్ణయించుకున్నానండీ. నాకా భర్త వద్దు. సంసారం అసలే వద్దు. నాకీ పాప కావాలి.'' సుశీల ముఖంలోకి ఆశ్చర్యంగానూ, ఆనందంగానూ చూస్తూంది డాక్టర్.

''నిజంగానా సుశీలా?''

''అవునండీ, 'అమ్మా నేనెందుకు వద్దు' అని నిలదీస్తోందండీ నాబిడ్డ. నెలలు మోసి కన్న నాకు భారం కావు తల్లీ...నిన్ను చూసే వాళ్ళకే నువ్వు భారం అని ఎలా చెప్పను. వద్దండీ...నేనంత దారుణం చెయ్యలేను... నన్ను క్షమించండి.'' వస్తూన్న దుఃఖాన్ని అడ్డుకుందుకు ప్రయత్నించింది సుశీల.

''నో. డోన్ట్ క్రై సుశీలా. నీ ధైర్యం నాకు సంతోషాన్నే కలిగిస్తూంది. నీలాగా ఒక్క తల్లైనా ఎప్పుడైనా నిలబడుతుందా అని ఎదురుచూశాను. గుడ్. హేవ్ యువర్ బేబీ గాళ్. నేనుండగా నీకు భయం లేదు. సుశీలా, స్త్రీ జీవితాల విలువ ఇంత. ప్రగతిపథంలో పైపైకి పోను మగవాని దయకీ, దాక్షిణ్యానికీ, మనసుకూ దూరదూరంగా పోతూంది. ఈ ఎంపిక ఆమె స్వయాన చేసుకున్నది సుమా. ఫలితాలు ఎలాంటివైనా ఎదుర్కోక తప్పదు. ప్చ్, వివాహ వ్యవస్థపట్ల మన దృక్పథం మారేంతవరకూ ఆడదాని జీవితం ఇంతే-ఎదురీత. వెల్.. నర్స్ రామారావు గారిని పిలు'' అంటూ డాక్టర్ కుర్చీలో చేరబడింది. ''ఎస్, డాక్టర్'' అంటూ సంతోషంగా లోపలికి వచ్చిన రామారావు ముఖం చిన్నబోయింది, సుశీల ఇంకా అక్కడే కూర్చుని ఉండడం చూసి.

''మిస్టర్ రావ్. సుశీల నిర్ణయం మార్చుకోలేదు. మీరే మీ నిర్ణయం మార్చుకుని ఆమెని తీసుకువెళ్ళండి.''

''సుశీలా, ఏమిటీ నాటకం?''

''నాకు తెలుసు మీకు కోపం వస్తుంది. నన్ను కొడతారు. చచ్చేలా కొడతారు. అప్పుడైనా ఈ గర్భం విచ్ఛిన్నం కాదా అనుకుంటారు. నాకా బాధలు ఎదుర్కొనే ఓర్పు లేదిప్పుడు. ఒంటి మీది దెబ్బలు భరించగలనేమో గానీ నా ఈ గర్భస్థ చిన్నారికి హాని కలిగితే సహించలేను. మీరు వెళ్ళండి'' అంది. కంట తడిలేని సుశీలని వింతగా చూశాడు రామారావు. ''మీ పుట్టింటికా?'' వెటకారంగా అడిగాడు ఎక్కడికెడతావన్నట్టు. ''అక్కడా మీలాంటి వాళ్ళే కద...కాదు.'' ''రావ్, మీరు వెళ్లండి ఆమెని నిర్ణయించుకోనివ్వండి.''

''అది నా ఇంటికి రానక్కరలేదు డాక్టర్. ఎక్కడైనా చావమనండి'' అంటూ చరచర బయటికి వెళ్ళిపోయాడు రామారావు. చేతకాని కోపం అతణ్ణి వణికించేసింది. ''వెల్.'' ఆగింది డాక్టర్.

''నేను..నేను ఏదైనా హాస్టల్‌లో చేరతాను డాక్టర్. ఈ పూట వెతుక్కుంటాను.'' ధైర్యంగా నిలబడింది సుశీల. డాక్టర్ ఎడ్రస్ రాసి ఓ కాగితం అందించింది. ''చాలా మంచి వర్కింగ్ ఉమన్స్ హాస్టల్. పిల్లల కోసం క్రెష్ కూడా ఉంది'' అంది. నవ్వుతూ ఆ చీటీ అందుకుంది సుశీల. ●